818) సామంతం / సామ

ప|| పలుయోనులందు పుట్టి భ్రమసితిని| అలర నే నేజాతి ననుకొందునయ్యా ||

చ|| వెనక జన్మముల నా వేడుకైన కాపురాల |యెనయు సతులు సుతులెందరో|
మునుకొని యీ జన్మమున గొందరున్నారు |మనసున నెవ్వరి మా వారందునయ్యా ||

చ|| ఆదికాలముననుండి ఆయా దేహాలు మోచి |ఆదెస యేమేలు నాసొమ్మని వుంటినో|
నారించి యిప్పుడు గొన్ని నావి యనుచు నున్నాడ |యేది సతమని వుందు యెఱిగించవయ్యా ||

చ|| అన్నిటా నాబాము చూచి అంతలో శ్రీవేంకటేశ |యెన్నరాని విజ్ఞాన మిచ్చితి విట్టె|
పన్నిన నామునుపటి పాట్లెల్లా నెంచుకొంటె | నన్ను జూచి నాలోనే నవ్వు వచ్చీనయ్యా ||